**బతుకమ్మ**

24 డిసెంబర్ 2023

# లోపలి కమ్మల్లో..

## కవర్ స్టోరీ




| | |
|---|---|
| 2023 ఆవిష్కరణలు | 8 |
| మేమున్నామనీ.. | 5 |
| ఎన్‌క్రిప్షన్ ఈజ్ | 15 |
| కథ.. | 16 |
| జాయ సేనాపతి.. | 22 |



13

ఆ సొమ్ముతో ఇల్లుకొంటే..


# రాజుల భాష- ప్రజల భాష

**ఆత్మీయ వాక్యం**



నూరేండ్ల కిందటి వరకు గూడ ఉర్దూల కవిత్వం రాసేటోండ్లు గారు. తెలుగుల రాయగూడదన్నట్లె, ఉర్దూల గూడ రాయవద్దన్నరు. పర్షియన్లనె రాసేటోళ్ళు. అరబ్బీలనయితె దేవుణ్ణి ప్రస్తుతిస్తు మాత్రమే కవిత్వం చెప్పాలె గాని వేరే తీరుగ రాయవద్దని ఆంక్షలుండేటివి. విశ్వనాథ సత్యనారాయణ ''దేవుణ్ణి స్తుతించా లంటే దేవ భాషలోపటనే రాయాలె కనుక దేవభాష వుండాలె'' అని వాదించినట్లున్నమాట. 'ముస్లింలు మాట్లాడేది ఉర్దూ అయినప్పటికీ, పర్షియన్‌లోపటనే కవిత్వం చెప్పినట్లు ముస్లిమేతరులు గూడ (నూటి కొక్కరు గావచ్చు) పర్షియన్‌ల కవిత్వం రాసి ప్రసిద్ధి పొందింన్రు. ఉర్దూల కవిత్వం జెప్తె చిన్నచూపు చూసేటోండ్లు. విశ్వనాథ సత్యనారాయణ తోటి ఒకసారి చెప్పిన. ''మీరు తెలుగుల రాసింది నా అటువంటి వానికి కూడ తెలువకపాయె. కాబట్టి దయచేసి మీరు తెలుగుల రాసుడు బందుచేసి సంస్కృతంలనే రాస్తే సంస్కృతం తెల్సిన వాండ్లకన్న మీ ప్రతిభ తెలుస్తది. మీ స్థాయి వాండ్లకు అర్థమయితది. మీరు తెలుగుల రాసుడెందుకు? మీరు రాసింది అర్థం గాక మేం తిప్పలపడుటెందుకు? నీకేం తెలుస్తదిలే అని మీరు అనుడెందుకు. సంస్కృతంలనే రాయండి'' అని (విశ్వనాథ ప్రతిభ ఉత్తరాది వారికి తెల్సేటందుకు ఆయన 'వేయిపడగల'ను ఈనాటి ప్రధాని పి.వి. నర్సింహారావు 'సహస్రఫణ్' పేరిట హిందీలకు తర్జుమా చేసింన్రు). దేశీయ భాషలకు (వెర్నాకులర్స్) సంబంధించి అప్పటి పురాతన భావాలు అట్ల వుండేటివి. మొదట దేవుండ్లు, తర్వాత దేవతలు, అటు తర్వాత అవతారాలు, వాటి తర్వాత ఉన్నత వంశాలు– పురాణాల నిండ ఇవ్వే. వీటిని దేవభాషల చెప్పింన్రు. ఇది సామాన్య ప్రజల భాషకాదు, వాండ్ల జీవితమూ కాదు. ఈ ధోరణి అన్ని భాషలల్ల ఒక్కటే. అటువంటి పర్షియన్ – రాజభాష – నుంచి ఉర్దూ – ప్రజల భాషకు వచ్చుడు పెద్ద మార్పుగాదా? అయితే ఇది ఒక వర్గానికి మాత్రమే మేలుచేసింది.

**''మీరు తెలుగుల రాసింది నా అటువంటి వానికి కూడ తెలువకపాయె. కాబట్టి దయచేసి మీరు తెలుగుల రాసుడు బందుచేసి సంస్కృతంలనే రాస్తే సంస్కృతం తెల్సిన వాండ్లకన్న మీ ప్రతిభ తెలుస్తది. మీ స్థాయి వాండ్లకు అర్థమయితది. మీరు తెలుగుల రాసుడెందుకు? మీరు రాసింది అర్థం గాక మేం తిప్పలపడుటెందుకు? నీకేం తెలుస్తదిలే అని మీరు అనుడెందుకు. సంస్కృతంలనే రాయండి''**

**- కాళోజీ నారాయణ రావు ఆత్మకథ 'ఇదీ నా గొడవ' నుంచి**

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

**పోస్టు ద్వారా**

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com